క్లుప్తంగా

కొత్త ప్రమోషన్ పాలసీ అమలు చేయాలి



నిజామాబాద్ సిటీ: బీఎస్ఎన్ఎల్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు కొత్త ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు బీఎస్ఎన్ఎల్ జాయింట్ ఫోరం ఆఫ్ నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ అండ్ అసోసియేషన్స్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని సంచార్‌భవన్‌లో ఉద్యోగులు గేట్ మీటింగ్, ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యోగుల డిమాండ్లు, 3వ వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, బీఎస్ఎన్ఎల్‌కు 4జీ, 5జీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెలా 28న జిల్లాలోని బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులతో మానవహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవీఎల్ కోరారు. సంస్థ ఉద్యోగులు సాయన్న, బాబన్న, కృష్ణ, ఎంఎస్‌వీ అనురాధ, పాండురంగం, ఎస్ఎఫ్‌టీఈ అజయ్‌కుమార్, కేశవ్‌రావు, రమేష్, ఎస్‌కే వలీ పాల్గొన్నారు.

సీపీఎం నుంచి గోవర్ధన్ బహిష్కరణ



ఖలీల్‌వాడి: పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేసిన మల్యాల గోవర్ధన్‌ను గతంలోనే జిల్లా బాధ్యతల నుంచి బహిష్కరించామని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పేర్కొన్నారు. గోవర్ధన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడుగా బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించటం పూర్తిగా బాధ్యత రహితమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ పేరును వాడుకొని స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తులను సీపీఎం ఎప్పుడు క్షమించదన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్ ఉన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కులాచారి దినేష్ కుమార్‌ను పార్టీ అధిష్టానం గురువారం ప్రకటించింది. దీంతో డిచ్‌పల్లిలో పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో కార్యకర్తలు పటాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, నడిపల్లి సర్పంచ్‌లు కులాచారి సతీష్ కుమార్, శివారెడ్డి, కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు లక్ష్మణ్, పానుగంటి సతీష్‌రెడ్డి, రాజశేఖర్, విఠల్ పాల్గొన్నారు.

దినేష్ కుమార్‌ను కలిసిన నేతలు



సిరికొండ: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్‌ను మండల పార్టీ నాయకులు గురువారం కలిశారు. రూరల్ అభ్యర్థిగా ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేస్తు దినేష్‌ను సన్మానించారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు రామస్వామి, బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, సతీష్, బాబురావు, శ్రీనివాస్, మోహన్, సాయాగౌడ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఈనెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. నగరంలోని అంబేడ్కర్ కాలనీలో మాదిగల విశ్వరూప బహిరంగ సభ సన్నాహక సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ ఈ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెడితే మాదిగ సమాజం మొత్తం అండగా ఉంటుందన్నారు. నాయకులు కనక ప్రమోద్, శనిగరం మురళికృష్ణ, పెద్ది యమున, గుస్సు పద్మ, సావిత్రి, సుధ, రాములు, రోడ్డప్రవీణ్, రాంచందర్, సంజీవయ్య, శేఖర్, కృష్ణ, సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా
- నగరంలో బీజేపీ ఇంటింటి ప్రచారం



నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: ఇందూరు ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఓటర్లను కోరారు. నగరంలోని 19వ డివిజన్‌లో గురువారం ఆయన ఇంటింటికీ బీజేపీ ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలు మంగళహారతులతో ధన్‌పాల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను విస్మరించిందని, ఏ ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదని, రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్చలేదని విమర్శించారు. అర్బన్ నియోజకవర్గంలో పాలకులు కేవలం కబ్జాలు, కమీషన్లపైనే నడిచిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. కేసీఆర్, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా మాయమాటలతో మరోసారి మోసపోవద్దని కోరారు. రాబోయే రోజుల్లో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని, బీజేపీ మాట ఇస్తే తప్పకుండా కట్టుబడి ఉంటుందని, అర్బన్‌తోపాటు రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. అంతకుముందు కంఠేశ్వర్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్లు మీసాల సవిత శ్రీనివాస్, స్రవంతిరెడ్డి, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, గురుప్రసాద్, సాయిప్రవీణ్, రమేష్, బెండ రవి పాల్గొన్నారు.

'ధన్‌పాల్' గెలవాలని చార్‌ధామ్ యాత్ర..

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా గెలుపొందాలని నగరానికి చెందిన వినోద్, భాస్కర్ సతీసమేతంగా చార్‌ధమ్ యాత్ర చేపట్టారు. భగవంతుడి దీవెనలు, నగర ప్రజల ఆశీస్సులు సూర్యనారాయణపై ఎల్లవేళలా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సూరన్నను గెలిపించాలని వారు కోరారు.



చార్‌ధామ్ యాత్రలో ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న నగరవాసులు

ఆలయ పరిసరాల్లో ప్రత్యేక బ్యానర్ పెట్టి పూజలు చేశారు.

బీసీ బంధులో గౌడ కులస్తులను చేర్పిస్తా





మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.. యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- డిచ్‌పల్లిలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

డిచ్‌పల్లి: మరోసారి అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి గౌడ కులాన్ని బీసీబంధు పథకంలో చేర్పించేందుకు కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో గురువారం గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. బీసీ బిడ్డనైన తనను మీరంతా మరోసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే, ఈసారి మంత్రి పదవి వచ్చే అవకాశముందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గౌడ కులస్తులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు గీతకార్మికులు ఉపయోగించే మోకు బహూకరించి, గజమాలతో ఘనంగా సత్కరించారు. గౌడ మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాల సుదాకర్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడసంఘం జిల్లా నాయకులు రాజాగౌడ్, నర్సాగౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, పర్వాగౌడ్, ఏజీగౌడ్, గిరిధర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, జయసింహాగౌడ్, మురళీగౌడ్, తొండకూర్ రాజుగౌడ్ పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): డిచ్‌పల్లికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నిజామాబాద్‌లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మోపాల్ మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, యువకులు ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో గురువారం రాత్రి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ మాత్రమే క్రైస్తవుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే క్రైస్తవ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ రావు, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో నామినేషన్లను శుక్రవారం నుంచి స్వీకరించబడుతాయని రిటర్నింగ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 నుంచి 10వరకు ఉదయం 11గంటల నుంచి 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. 13న నామినేషన్ల పరిశీలన, 15న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 30న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా నామినేషన్లు వేసే వారు సెక్యూరిటీ డిపాజిట్ రూ.10వేలు నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ తదితర పత్రాలు సమర్పించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.5వేలతో, సంబంధిత ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్లకు సంబందించి నియమనిబంధనలు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ఉన్నాయన్నారు.

6న గిరిరాజ్‌లో జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో ఈనెల 6న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చదువుకొని ఉత్తీర్ణులైన 2022–23 విద్యార్థుల కోసం నిజామాబాద్‌లోని ఐటీ హబ్‌చేత ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులు టీహబ్ నిజామాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 10 గంటలకు జీజీ కళాశాల ఆవరణలో హాజరుకావాలన్నారు.

దరఖాస్తు చేయించాలి

నిజామాబాద్‌అర్బన్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌ల కోసం అర్హత కల్గిన విద్యార్థులతో జిల్లాలోని ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు దరఖాస్తు చేయించాలని డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈనెల 7లోపు చేయించాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



ధర్పల్లిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, దీంతో వారికి సరైన న్యాయం జరుగుతుందని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి భూపతిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. అనంతరం మండలంలోని హొన్నాజిపేట్ బీఆర్ఎస్ సర్పంచ్ భగవాన్‌రెడ్డి తన 150 అనుచరులతో భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు శేఖర్ గౌడ్ , ముప్పగంగారెడ్డి, ఇమ్మడి గోపి, గంగాధర్, ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం రూరల్ మండలంలోని పలు గ్రామాల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి

సిరికొండ: భారత జాగృతి జిల్లా కో కన్వీనర్ తాళ్లరామడుగు గ్రామానికి చెందిన కుందేళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఉపసర్పంచ్ మురళి, వార్డు సభ్యుడు సయ్యద్ ఫారూఖ్, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్, రాజేశ్వర్, సల్మాన్, నికేష్, రాజేష్, ప్రణయ్, గణేష్, శ్రీకాంత్, గౌతమ్, పోషరావు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు బాకారం రవి, సంతోష్, రవివర్మ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించే వారికే మా ఓటు



మాట్లాడుతున్న ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని పెన్షనర్ల సమస్యలను పరిష్కరించే వారికే రాబోయే ఎన్నికల్లో మా మద్దతు ఉంటుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్మానించారు. నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్టు భవనంలో గురువారం సంఘ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈపీఎస్ పెన్షనర్లకు రూ.9000/-, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఇంటీరియమ్ రిలీఫ్ 30శాతం ఇస్తూ, నగదు రహిత వైద్యాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా అమలు చేస్తామన్న వారికే రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు ఆదేశాలిచ్చిన ఈపీఎస్ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రూపాయి పెంచలేదని, గత పార్లమెంటు ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా నీటి మీద రాతల మార్చాయన్నారు. రాష్ట్రంలో 30 లక్షల పెన్షనర్ల కుటుంబ ఓట్లు ఉన్నాయని, అదేవిధంగా జిల్లాలో పెన్షనర్ల కుటుంబ ఓట్లు యాభై వేలకు పైగా ఉన్నాయని వారు ఈ ఎన్నికలలో కీలకంగా వ్యవహరిస్తారన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు శాస్తుల దత్తాత్రేయ రావు, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, జిల్లా నాయకుడు లావు వీరయ్య, భోజారావు, ప్రసాదరావు, అద్దంకి హుషాన్, సిర్పా హనుమాండ్లు, రాధాకిషన్, అశోక్, బాబాగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండుగ



గ్రామదేవతలకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊర పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు గ్రామ దేవతలను బోనాలతో ఊరేగించి నైవేద్యం సమర్పించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రార్థించామని గ్రామస్తులు తెలిపారు. గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని క్లబ్ సభ్యులు ఎన్నికల విధానంలో ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ), 143, ఫెడరేషన్‌లకు సంబంధించిన అభ్యర్థులు పోటీలో నిలబడగా, ఐజేయూ యూనియన్ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా రామకృష్ణ, ప్రధానకార్యదర్శిగా శేఖర్, కోశాధికారి సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మండేమోహన్, ఉపాధ్యక్షులుగా అంజేయులు, గోవింద్‌రాజు, ఎండీ అజ్మత్, ఇంగు శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శిగా లక్కం మనోజ్‌రెడ్డి, కట్టసతీష్, చతుర్వేదం, దేవిదాస్, హేమంత్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం సత్యానంద్ గురువారం ప్రారంభించారు. సీసీ నర్సయ్య, వీడీసీ ప్రతినిధులు గంగారెడ్డి, గోవర్ధన్, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	57,350		

\- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

\- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మా ఊరి పొలిమేర-2 -11.00,10.30
	భగవంత్ కేసరి -1.30, 7.20
	విధి(తెలుగు)-4.30
స్క్రీన్-2	లియో(తెలుగు)- 1.40,10.20
	మా ఊరి పొలిమేర-2 -4.40,7.30
స్క్రీన్-3	కీడా కోలా(తెలుగు)-10.50,4.40, 7.30,10.20
	నరకాసుర(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కీడా కోలా(తెలుగు)-1.35,7.40
	భగవంత్ కేసరి(తెలుగు)-4.15
	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20
	లియో(తెలుగు)-4.05
స్క్రీన్-3	మా ఊరి పొలిమేర-2 -10.30
	విధి(తెలుగు)-1.20
	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45
	కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10
స్క్రీన్-4	లియో(తెలుగు)-7.10
	భగవంత్ కేసరి(తెలుగు)-10.35
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	కీడా కోలా(తెలుగు)

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి చేయూత



జక్రాన్‌పల్లి: మండలంలోని పుప్పాలపల్లి గ్రామానికి చెందిన తౌడ కాషామణి ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి గురువారం ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దావుల సంతోష్, ముదిరాజ్ సంఘ నాయకులు యాటకర్ల గణేష్, కార్తీక్, జితేష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి శివారులోని పవర్‌గ్రిడ్, నిజామాబాద్ సంస్థ ఆధ్వర్యంలో సీవీసీ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం బహుమతులు ప్రదానం చేశారు. పవర్‌గ్రిడ్ డీజీఎం ప్రభాకర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థినులు యశస్విని, వర్ష రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -19 నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ప్రిన్సిపాల్ సంగీత గురువారం విద్యార్థినులను అభినందించారు. ఈ నెల 3నుంచి 5వరకు బూరుగుపల్లి (గజ్వేల్)లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటున్నారని ఆమె తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



మోపాల్: మండలంలోని ముదక్‌పల్లిలోగల గీతాంజలి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు బ్యాంకు సీనియర్ మేనేజర్ లకావత్ విజయ్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం అవినీతి రూపుమాపుదామని ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.